



సత్యవాణి కంపెనీ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు

# 'సత్యవాణి' ఉద్యోగుల వినోదాల సందడి

ఆర్కిటెక్చరల్, సివిల్, స్ట్రక్చరల్ కన్సల్టెన్సీ సర్వీసుల్లో అగ్రగామి సంస్థల్లో ఒకటిగా వెలుగొందుతున్న సత్యవాణి గ్రూప్ ఆఫ్ కంపెనీల 14 వ వార్షికోత్సవాలు శిల్పకళావేదికలో ఘనంగా జరిగాయి. తమకు అప్పగించిన లక్ష్యాలను చేరుకోవడంలో సతమతమయ్యే ఉద్యోగులు కుటుంబంతో మూడుగంటల పాటు పూర్తి వినోదంలో మునిగితేలారు. టార్గెట్‌లు పూర్తి చేయడమే కాదు... పూర్తి చేసిన ఆనందంలో తామేం చేస్తామో కొంతమంది నృత్యాల రూపంలో చెప్తే.. పౌరాణిక పాత్రలను కొంతమంది ప్రదర్శించారు. తామేం తక్కువ తినలేదంటూ నేర్చుకున్న అంశాలను అందరి ముందూ ప్రదర్శించి మెప్పునూ పొందారు ఉద్యోగుల చిన్నారులు. డ్రమ్స్‌పై మాస్టర్ సిద్ధార్థ చేసిన విన్యాసాలు ఆహూతులను కట్టిపడేశాయి. ప్రఖ్యాత డ్రమ్స్ కళాకారుడు శివమణితో పోల్చేస్తూ మరీ ఆ చిన్నారి అద్భుత ప్రతిభా పాటవాలను కొనియాడేశారందరూ! తమ సంస్థ జరుపుకుంటున్న 14వ వార్షికోత్సవమిదని, కంపెనీ ఎదుగుదలలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది కాబట్టే వారితో ఈ ఆనందాన్ని పంచుకుంటున్నామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సూర్యప్రకాశ్ తెలిపారు.